

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 93 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 24, ఫిబ్రవరి 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# మైనింగ్ మాఫీయా హల్చల్ !



## రాత్రులంతా ఇసుక తవ్వకాలే

ఇరిగేషన్ ఏఈలు డిఇలు పై అధికారులు ఇసుక వ్యాపారం చేస్తున్నారు

ప్రభుత్వం మైనింగ్ మాఫియాను కట్టడి చేయమంటుంది

జెసిబిలు తొవ్వడం టిప్పర్లు తిరగడం ప్రజలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు.

సీపీలు ఆదేశించిన ఎక్కడ తగ్గని మైనింగ్ దందా

దామెర గుట్టలను దంచుకుంటున్నారు

రాష్ట్రమంతా ఒకటే ఇసుక దోపిడీ

అనుమతులు లేకున్నా యథేచ్ఛగా ఇసుక దందా చేస్తున్నారు

ఇసుక దోపిడి వాటాదారుల వ్యాపారంలో అందరికీ వాటాలున్నాయి

సీఎం రేవంత్ రెడ్డి గృహం దాలిస్తేనే మైనింగ్ మాఫియా తగ్గిపోతుంది

డాక్టర్ బరిగెల శివ



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో ఇసుక మాఫియా దోపిడీకి హద్దులు లేకుండా పోతున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి ఇసుక మాఫియాను నిర్మిలించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కష్టపడి ఇష్టపడి చేపడుతున్న ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక రవాణాను స్వయంగా ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా అధికారులతో సమీక్షలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను పంచాలని ప్రభుత్వం నిర్ణయించగా.తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఇసుక మాఫియా దోపిడీ విపరీతంగా పెరిగిపోతుందన్నారు.పోలీస్ కమిషనర్లు స్వయంగా రంగంలోకి దిగి ఇసుకతవ్వకాల ప్రాంతాలను పరిశీలిస్తూ పకడ్బందీ కేసులు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది పోలీస్ అధికారులు ఇసుక మాఫియా కు సహకరిస్తుండడంతో లోలోపల రాత్రికి రాత్రే గుట్టలు తోడడం ఇసుక రవాణాను అక్రమంగా సరఫరా చేయడం మైనింగ్ మాఫియా నిరంతర ప్రక్రియలాగా పెట్టుకొని ఇసుక దోపిడికి పాల్పడుతుందన్నారు. హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలం ఉల్లిగడ్డ దామెర గ్రామంలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతూ 30 టిప్పర్లు నాలుగు జెసిబిలతో గిద్దెలగుట్టను,అక్రమంగా తవ్వకాలకు

- మిగతా 2లో..



## బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించిన సీఎం


సతీ సమేతంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శించారు

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీర్వాదం ప్రజా సేవకు దోహదపడుతుంది

వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న సీఎం దంపతులు

యాదాద్రి(జై భీమ్ న్యూస్)

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని గోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు. ఆగమ శాస్త్రం ప్రకారం వేదపండితులు నిర్ణయించిన సుమూర్తాన మహా కుంభాభిషేక సంప్రోక్షణ జరిగింది. వానమామలై మఠం పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పూజాది కార్యక్రమాల మధ్య ముఖ్యమంత్రి బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు.శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను దీవించిన డాక్టర్ బరిగెల శివ

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జినుగు వేమన రెడ్డి దంపతులు

రాయపర్తి(జై భీమ్ న్యూస్)

నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ బరిగెల శివ.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలోని గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక రేణుక.ఎల్లయ్య దంపతుల ఏకైక పుత్రిక అఖిల.మనోహర్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను గ్రామ పెద్దలతో పాటు ఆశీర్వదించినారు.జినుగు వేమన్ రెడ్డి దంపతులతో పాటు జై భీమ్ సంస్థల చైర్మన్ పాల్గొని వివాహ వేడుకలకు వన్నెతెచ్చారు.

## రామస్వామి పార్థివ దేహానికి నివాళులర్పించిన జై భీమ్ చైర్మెన్



రామస్వామి కుటుంబాన్ని ప్రమర్శించి ధైర్యం చెప్పారు

గ్రామస్తులంతా రామస్వామి కుటుంబానికి సహకరించాలన్నారు

వరంగల్(జై భీమ్ న్యూస్)

రెడ్డిపాలెం గ్రామంలో బంధువులైన సూరారపు రామస్వామి గారి పార్థివదేహానికి నివాళులు అర్పించిన డాక్టర్ బరిగెల శివ,వారి కుటుంబ సభ్యులను పరమార్శించి వారిని ఓదార్చి ధైర్యపరిచారు.కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తూ సహకరించాలని రెడ్డిపాలెం గ్రామస్తులకు సూచించారు.



## క్రైస్తవ సంఘ నిర్మాణం జరగాలి

సొంత సంఘం అభివృద్ధి కొరకు సహకరిస్తాను

క్రైస్తవ జీవితం మనిషిలో మార్పును మానవత్వాన్ని పెంచుతుంది

2

## బుద్ధుని సిద్ధాంతాలను కాపాడుకుందాం

2

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# క్రైస్తవ సంఘ నిర్మాణం జరగాలి

**సొంత సంఘం అభివృద్ధి కొరకు సహకరిస్తాను**

**క్రైస్తవ జీవితం మనిషిలో మార్పును మానవత్వాన్ని పెంచుతుంది**



**రాయపర్తి(జై భీమ్ న్యూస్)**

2024 డిసెంబర్ క్రిస్మస్ వేడుకలకు అనేక సార్లు పిలిచినప్పటికీ..! నా సమయభావం వలన వెళ్లలేక పోవడం జరిగింది. ఆదివారం, తరుమలాయపల్లి ఇండియన్ పెంతెకోస్తు (ఐపిసి)చర్చిలో ఆరాధన జరుగుతున్న క్రమంలో వెళ్లి పాస్టర్ డేవిడ్ సంఘస్తులతో చర్చి డెవలప్మెంట్ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. తదనంతరం సంఘ కాపరి సంగస్తులు ప్రేయర్ చేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల చైర్మన్ మాట్లాడుతూ గ్రామంలో క్రైస్తవ సంఘం నిర్మాణం దాల్చాలని సంఘ కాపరిని కోరినట్లు తెలిపారు. చర్చి నిర్మాణం కొరకు అందరు కలిసికట్టుగా పాటుపడాలని తెలిపారు. తలవద్దుగా సంఘ నిర్మాణం కొరకు తప్పకుండా సహకరిస్తానని హామీ ఇచ్చారు. తీరిక సమయం దొరికినప్పుడు తప్పకుండా గ్రామంలోని మన సంఘంలో ప్రార్థన సహవాసంలో పాల్గొంటానన్నారు. సంఘం అభివృద్ధి చెందినట్లయితే కాలనీవాసులు అభివృద్ధి చెందినట్లేనన్నారు. సంఘ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. సంఘం నిర్మాణం పట్ల సంఘ కాపరిని వివరాలు అడిగి తెలుసుకోవడమే కాకుండా సంఘం నిర్వహిస్తున్న ప్రార్థన ఆరాధన స్తుతి ఆరాధన విశేషాలను క్షుణ్ణంగా తెలుసుకొని ఆనందపడ్డారు.

# మైనింగ్ మాఫియా హల్చల్

మొదటి పేజీ తరువాయి



పెడుతూ ఇసుక వ్యాపారన్ని కొనసాగిస్తున్నారన్నారు. అంబాలా,బావుపేట్,ములుగు భూపాల్ పల్లి ప్రాంతాలలో అక్రమ ఇసుక తవ్వకాలతో పాటు అక్రమ ఇసుక రవాణాలు కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు పెట్రేగి పోతుండడంతో ఇసుక వ్యాపారం బంగారం సంపదల దోచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. 119 నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు,మంత్రులు దగ్గరుండి మైనింగ్ మాఫియాను తరిమికొట్టాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ ప్రజలకు అసౌకర్యాలను కల్పిస్తూ రాత్రుల పూట ఇసుక రవాణాను కొనసాగిస్తున్న అక్రమ దందా వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వం ఇసుక దోపిడిని కట్టడి చేయమని అన్ని జిల్లాల కలెక్టర్లకు కఠినమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు దగ్గరుండి వ్యాపారానికి సహకరిస్తున్నారన్నారు. రాత్రంతా నడుస్తున్న టిప్పర్ల ప్రయాణానికి సహకరిస్తున్న పోలీస్ అధికారులు ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడం సిగ్గుకరమన్నారు. తవ్వకాలకు అనుమతులు లేని ప్రాంతాల్లో ఇసుకనుతోడి అమ్ముకుంటూ వందల కోట్లు వేల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్నారన్నారు. మారుమూల ప్రాంతాలలో కొండలను తోడడం గుట్టలను తోడడం కాలువల పక్కన ప్రాంతాలను తోలడం మైనింగ్ మాఫియాకు అలవాటుగా మారిపోయిందన్నారు. ప్రతి నాయకుడు పట్టుదలతో క్రమశిక్షణతో వారం రోజులపాటు ఇసుక మాఫియాను అంతం చేసే విధంగా కార్యాచరణలు రూపొందించుకొని ప్రభుత్వం పరువును కాపాడాలన్నారు. అన్ని ప్రాంతాలలో అక్రమంగా సాగుతున్న ఇసుక మాఫియాను అడ్డుకోవడానికి ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయాందోళనలకు గురవుతూ జీవిస్తుండగా మైనింగ్ మాఫియా చేస్తున్న వ్యాపారంలో పాత్రధారులు సూత్రధారులు ప్రత్యక్ష సహకారదారులు పరోక్షపు సహకారదారులు గుట్టుచప్పుడు కాకుండా డబ్బులు తీసుకొని సహకరిస్తుండడం ప్రభుత్వ వ్యవస్థలను మట్టికరిపిస్తూ ఆత్మాభిమానాన్ని సంపుకొని బతుకుతున్నారన్నారు. పైస సంపాదన కోసం వ్యాపారానికి పాల్పడుతున్న మైనింగ్ మాఫియా మంచి,చెడు అనే భేదం లేకుండా అన్ని రకాల అధికారులను ప్రలోభాలకు గురి చేసుకుని అక్రమ దందా కొనసాగిస్తున్నారని తెలంగాణ రాష్ట్రమంతా కోడైకొస్తుందన్నారు. స్వయంగా రాష్ట్ర సీఎం చెప్పినాక కూడా ఇసుక తవ్వకాలను అక్రమ రవాణాను కట్టడి చేయకపోవడం ఎంతటి దుర్మార్గమన్నారు. రోజంతా తవ్వకాల పేరున ఇసుక రవాణా అక్రమంగా జరుగుతుండగా రాత్రంతా శబ్ద ధ్వనులతో కాలుష్య వాతావరణంతో "మాఫియా నా మజాకానా"అంటూ ఇసుక వ్యాపారం చేస్తున్నరన్నారు. అడ్డుపడుతున్న యువతను అడ్డుపడుతున్న గ్రామస్తులను పోలీస్ అధికారులచే వేధింపులకు గురిచేసి భయభ్రాంతులకు గురి చేస్తూ ఇరిగేషన్ అధికారుల సంపూర్ణ సహకారంతో విచ్చలవిడి వ్యాపారాన్ని రచ్చ రచ్చగా కొనసాగిస్తున్నారన్నారు. మైనింగ్ అధికారులు దొంగ సాకులు చెబుతూ పరిధిలన్నింటిని ఏరియాల వారీగా పంచుకుంటూ దిక్కుమాలిన సమాధానాలు చెబుతూ ఆయా ప్రాంతాలు మా పరిధిలోనికి రాదంటూ దాటవేస్తున్నారు తప్ప రాత్రుల పూట అక్రమంగా సాగుతున్న ఇసుక మాఫియాను అడ్డుకోలేకపోతున్నారన్నారు. పైసల పంపకాలు, పైసల సంపాదన ఎంతటి మోసాలకు దారితీస్తుందో ఇసుక మాఫియా నిర్వహిస్తున్న మైనింగ్ దందా కండ్లకద్దినట్టు చూపిస్తుందన్నారు. అధికారులకు తెలియకుండా ఒక్కటిప్పర్ కూడా బయటకు కదలదు అనేది ఎంత నిజమో అక్రమ తవ్వకాలను కట్టడి చేయకపోవడం కూడా అంతే నిజం అన్నారు. ప్రభుత్వ అధికారులు చేస్తున్న ఆగడాలను నిర్మూలించడం కోసం నాయకులు పోలీస్ కమిషనర్లు జిల్లా కలెక్టర్లు ఐక్యంగా ముందుకు సాగుతూ రహస్యంగా కొనసాగుతున్న ఇసుక రవాణాను పసిగట్టి అక్రమ ఇసుక తవ్వకాలదారులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ప్రభుత్వాల అనుమతులు లేకుండా ఏ ఒక్క క్యూబిక్ మీటర్ సాండను తవ్వడానికి వీలులేని కఠినమైన ఆంక్షలు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుండగా ఇంతటి బయపెట్టే ఇసుకతవకాలకు పాల్పడుతున్న ముఠా గ్రూపులను కటకటాల వెనక్కి పంపాలన్నారు. సీఎం మాట వినకుండా మైనింగ్ మాఫియాకు సహకరిస్తున్న అధికారులను గుర్తించి శాశ్వతంగా ఉద్యోగంలోకెళ్లి తొలగించాలన్నారు. గతంలో ఖమ్మంలో ఇసుక రవాణా కొనసాగుతుందని లారీల నిలుపుదలను నిలదీస్తూ అధికారులను మందలించిన మంత్రి సీతక్క పిఏ ను కేసుపెట్టి జైలుకు పంపించిన ఘనత కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యులైన ప్రజలను అర్ధరాత్రి వేళ భయభ్రాంతులకు గురిచేయిస్తూ రాష్ట్రమంతా టిప్పర్ల రవాణాతో ఇసుక మాఫియాకు పాల్పడుతుంటే అధికారులు అంతా రహస్య ఒప్పందాలతో సహకరిస్తూ ప్రభుత్వ చరిత్రను పతనం చేయాలని ప్రయత్నం చేయుచుండడం ముమ్మాటికి నేరమన్నారు. అధికారులారా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరిస్తూ అర్ధరాత్రి వేళ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోకపోతే ఒక్కొక్క ప్రాంతాన్ని గుర్తిస్తూ సహకరిస్తున్న అధికారుల భరతం పడతామంటూ హెచ్చరించారు.

# బుద్ధుని సిద్ధాంతాలను కాపాడుకుందాం




**బీహార్(జై భీమ్ న్యూస్)**

హిందూ గ్రంథాలు బుద్ధుడిని ఖండించినట్లయితే, బ్రాహ్మణులు అతని పవిత్ర స్థలాన్ని ఎందుకు నియంత్రిస్తారు? బుద్ధగయలో నిరసనకారులు మహాబోధి ఆలయంపై బ్రాహ్మణ నియంత్రణను ముగించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం కన్నుమూయడంతో సన్యాసులు నిరాహారదీక్ష చేస్తున్నారు.

**బోధ్ గయ - మహాబోధి**

మహావిహార ఆలయ నిర్వహణను బౌద్ధ సమాజానికి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 నుండి వందలాది మంది బౌద్ధ సన్యాసులు, అనుచరులు నిరవధిక రిలే నిరాహార దీక్ష చేపట్టారు. బౌద్ధం మరియు బౌద్ధ తత్వాన్ని చారిత్రాత్మకంగా విమర్శించిన మత గ్రంథాలు ఉన్న బ్రాహ్మణులు ఈ పవిత్ర స్థలం పరిపాలనను ఎందుకు నియంత్రిస్తున్నారు అని నిరసనకారులు ప్రశ్నిస్తున్నారు. వారి అసమ్మతి స్పష్టంగా ఉంది- హిందూ గ్రంథాలు బుద్ధుడిని, బౌద్ధ తత్వశాస్త్రాన్ని విమర్శించినప్పుడు, మహాభారతం మగధను "పాపుల భూమి"గా పేర్కొన్నప్పుడు, బుద్ధుడిని చూడటం వలన మరణశిక్ష విధించబడినప్పుడు, ఇప్పుడు బ్రాహ్మణులు మహాబోధి ఆలయ నిర్వహణపై ఎందుకు నియంత్రణలో ఉన్నారు? బోధ్గయాలోని మహాబోధి దేవాలయం సమీపంలో జరుగుతున్న ఈ నిరసన, శాంతియుత ప్రదర్శనలో బహిరంగ ఆకాశం క్రింద కూర్చున్న వందలాది మంది సన్యాసులు,సన్యాసినులను ఆకర్షించింది. వారి ప్రాథమిక డిమాండ్ బౌద్ధ మత వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యాన్ని నిలిపివేయడంఆలయ పరిపాలనను పూర్తిగా బౌద్ధ సమాజానికి బదిలీ చేయడం. త్రిపుర, లడఖ్, ఉత్తరప్రదేశ్ మరియు మహారాష్ట్రతో సహా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మద్దతుదారులు ఈ సామూహిక ఉద్యమంలో పాల్గొనడానికి, సంఘీభావం తెలియజేయడానికి వస్తున్నారు.

**మహాబోధి ఆలయ ఉద్యమానికి ప్రపంచవ్యాప్తంగా మద్దతు వెల్లువెత్తుతోంది.**

**మహాబోధి ఆలయ ఉద్యమానికి ప్రపంచవ్యాప్తంగా మద్దతు వెల్లువెత్తుతోంది.**

అపారమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన మహాబోధి మహావిహారాన్ని వైదిక బ్రాహ్మణులు "బ్రాహ్మణీకరించారు" అని నిరసనకారులు వాదించారు, దీనిని వారు బుద్ధ భగవానుడి బోధనలను అవమానంగా చూస్తున్నారు. నిరసన యొక్క తొమ్మిదవ రోజు, ఫిబ్రవరి 20, ప్రదర్శనకారులు బ్రాహ్మణ అంశాలు మరియు రాష్ట్ర అధికారులు నిరంతర వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. సన్యాసులను బెదిరిస్తున్నారని, వారి శాంతియుత సభకు అంతరాయం కలిగించేందుకు ఉద్దేశపూర్వకంగా పెద్ద శబ్దాలు సృష్టించారని, ప్రభుత్వ అధికారులు చర్చలు జరపడానికి నిరాకరించారని వారు ఆరోపించారు. ఉద్యమంలో కీలక వ్యక్తి అయిన డాక్టర్ విలాస్ ఖరత్ ఈ అంశాన్ని విశదీకరించారు, "మహాబోధి మహావిహారాన్ని మొదట అశోక చక్రవర్తి స్థాపించాడు,అతను ఈ గొప్ప మతాన్ని నిర్మించడానికి 100,000 బంగారు నాణేలను వెచ్చించాడు. నేడు ఇది బ్రాహ్మణ మహంతులు (పురోహితులు) ఆధీనంలో ఉంది,అందుకే ఈ ఉద్యమం ప్రారంభమైంది."

1949 నాటి బుద్ధగయ ఆలయ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, అంతర్జాతీయ సాంస్కృతిక చట్టాలకు విరుద్ధమని ఆయన విమర్శించారు."ఇది పూర్తిగా బౌద్ధ క్షేత్రం, అయినప్పటికీ బుద్ధగయ ఆలయ నిర్వహణ కమిటీ (బీటీఎమ్ సీ) బౌద్ధేతరుల ఆధిపత్యంలో ఉంది. బిటీఎంసి బ్రాహ్మణ సభ్యులు ప్రధాన ఆలయంలో గంటలు మోగిస్తారు మరియు ధూపం వేస్తారు మరియు బుద్ధుని విగ్రహాలను పాండవులతో తప్పుగా ముడిపెడుతున్నారు," అని అతను చెప్పాడు. బౌద్ధ సన్యాసులు సన్యాసినుల తలలకు బహుమతులు అందించినట్లు ఆరోపించిన బ్రాహ్మణ రాజు పుష్యమిత్ర శుంగ మరియు బోధి వృక్షాన్ని ధ్వంసం చేసిన మరొక బ్రాహ్మణ పాలకుడు శశాంక వంటి ఉదాహరణలను ఉటంకిస్తూ ఖరత్ చారిత్రక అన్యాయాలను కూడా ఎత్తి చూపారు. "ఈ చర్యలు మన సంస్కృతి గుర్తింపును తుడిచివేయడానికి 99ఉద్దేశించబడ్డాయి. ఇది సాధారణ పోరాటం కాదుబీ ఇది మన దేశం యొక్క గుర్తింపు మరియు గర్వాన్ని కాపాడటానికి పోరాటం" అని ఆయన నొక్కి చెప్పారు. శివుడు మరియు పాండవులకు లింక్ చేస్తూ, సైట్‌ను హిందూమతం చేయడానికి సంవత్సరాలుగా ఎలా ప్రయత్నాలు జరుగుతున్నాయో అతను వివరించాడు. ఖరత్ నొక్కిచెప్పారు, "భారతదేశం గుర్తింపు బుద్ధుడు, అశోకుడిలో పాతుకుపోయింది. మీరు బుద్ధుడిని అశోకులను తొలగిస్తే, మగధ గుర్తింపులో ఏమి మిగిలి ఉంటుంది? జాతీయ చిహ్నం, సింహాలు,ధర్మచక్రంతో కూడిన అశోక స్తంభం మన వారసత్వాన్ని సూచిస్తుంది. అయినప్పటికీ, 84,000 ఏనుగులలో ఒక ఏనుగు నిర్మించడం విషాదకరం. (బుద్ధుడిని సూచిస్తూ) ఈ ఏనుగు 1890లో మహంత్ నివాసంలో కనుగొనబడింది, అలాంటి వారి చేతుల్లో బుద్ధుని వారసత్వం ఎందుకు ఉంది. నిరాహార దీక్ష పదో రోజు పలువురు సన్యాసుల ఆరోగ్యం విషమంగా మారింది.

నిరాహార దీక్ష పదో రోజు పలువురు సన్యాసుల ఆరోగ్యం విషమంగా మారింది. 1949 బుద్ధగయ ఆలయ చట్టం అగ్నిప్రమాదంలో ఉంది. బిటి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. 1949 నాటి బుద్ధగయ ఆలయ చట్టం ఆలయ పరిపాలనను పర్యవేక్షించేందుకు తొమ్మిది మంది సభ్యులతో కూడిన బుద్ధగయ ఆలయ నిర్వహణ కమిటీ (బిటిఎంసి)ని ఏర్పాటు చేసింది. అయితే, నలుగురు సభ్యులు మాత్రమే బౌద్ధులు కాగా, చైర్మన్ (జిల్లా మేజిస్ట్రేట్)తో సహా మిగిలిన ఐదుగురు హిందువులు. ఈ అన్యాయమైన ఏర్పాటు బౌద్ధులకు గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన వారి పవిత్ర స్థలాన్ని నిర్వహించే హక్కును నిరాకరిస్తున్నదని నిరసనకారులు వాదించారు. నిరాహార దీక్ష పదో రోజు పలువురు సన్యాసుల ఆరోగ్యం విషమంగా మారింది. వారి పరిస్థితి రోజురోజుకూ విషమిస్తున్నట్లు వైద్యులు ధృవీకరించారు. డాక్టర్ విలాస్ ఖరత్, "ఇది ఆమరణ నిరాహారదీక్ష, ఈ వారసత్వాన్ని రక్షించడానికి మేము మా ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నాము." ఢిల్లీలో జరిగిన జి20 సమ్మిట్‌లో మురికివాడలను దాచేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలతో పోల్చి, ఉద్యమాన్ని అణిచివేసేందుకు పరిపాలన, పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు."జి20 సమయంలో మురికివాడలను కప్పిపుచ్చడానికి ఆకుపచ్చ తెరలు ఉపయోగించినట్లే, ఇక్కడ కూడా అదే విధమైన వ్యూహాలు అమలు చేయబడుతున్నాయి. అంతర్జాతీయ సందర్శకుల నుండి ఉద్యమాన్ని చూడకుండా నిరోధించడానికి నిరసన స్థలం వెలుపల ఒక పెద్ద వ్యాన్ నిలిపి ఉంచబడింది," అని ఆయన ఆరోపించారు. బిటీఎంసి సైట్ పవిత్రత కంటే లాభానికి ప్రాధాన్యత ఇస్తోందని ఖరత్ విమర్శించారు. "అంతర్జాతీయ కరెన్సీని సేకరించడానికి బిటిఎంసి విరాళాల కార్యాలయాన్ని తెరిచిందా, అయితే ఆలయాన్ని సందర్శించే యాత్రికులు ఎదుర్కొంటున్న దుర్వినియోగం లేదా ఇబ్బందుల గురించి పట్టించుకోలేదా?" అన్నాడు. ఈ నిరసనకు బౌద్ధ సంఘం ఆఫ్ ఇండియాతో పాటు శ్రీలంక, థాయిలాండ్, జపాన్ మంగోలియా నుండి అంతర్జాతీయ బౌద్ధ సంఘాలతో సహా భారతదేశం అంతటా అనేక బౌద్ధ సంస్థల నుండి మద్దతు లభించింది.

ఈ నిరసనకు బౌద్ధ సంఘం ఆఫ్ ఇండియాతో పాటు శ్రీలంక, థాయిలాండ్,జపాన్ మంగోలియా నుండి అంతర్జాతీయ బౌద్ధ సంఘాలతో సహా భారతదేశం అంతటా అనేక బౌద్ధ సంస్థల నుండి మద్దతు లభించింది.

రాజకీయ పరిణామాలు బౌద్ధుల అసంతృప్తి బీహార్ లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తమ డిమాండ్లను నెరవేర్చకుంటే నితీష్ కుమార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేస్తామని బౌద్ధ సంఘం స్పష్టం చేసింది. "మేము చాలా రోజులుగా ఇక్కడ కూర్చున్నాము. ప్రభుత్వానికి ఈ విషయం తెలియదా? ముఖ్యమంత్రి మరుసటి రోజు ఇక్కడకు రావాలి. ఆయనకు బౌద్ధమతం అంటే ఇష్టమని మేము విన్నాము, కానీ ప్రభుత్వం సంభాషణలో పాల్గొనడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. మా డిమాండ్లు నెరవేరే వరకు మా నిరాహార దీక్ష కొనసాగుతుంది. మా ప్రాణాలను త్యాగం చేస్తే మా జాతి గుర్తింపును కాపాడుకోవచ్చు," అని ఖరత్ పేర్కొన్నారు. ఈ నిరసనకు బౌద్ధ సంఘం ఆఫ్ ఇండియాతో పాటు శ్రీలంక, థాయిలాండ్, జపాన్ మంగోలియా నుండి అంతర్జాతీయ బౌద్ధ సంఘాలతో సహా భారతదేశం అంతటా అనేక బౌద్ధ సంస్థల నుండి మద్దతు లభించింది. అయితే ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎలాంటి పటిష్టమైన చర్యలు తీసుకోలేదు. ఉద్యమంలోని మరో ప్రముఖ స్వరం ఆకాష్ లామా మాట్లాడుతూ, "ప్రతి మత సమాజానికి దాని పవిత్ర స్థలాలపై పూర్తి నియంత్రణ ఉంటుంది, కానీ బౌద్ధులకు ఈ హక్కు నిరాకరించబడింది. బౌద్ధ సమాజం డిమాండ్లను విస్మరిస్తూ ప్రభుత్వం మహాబోధి ఆలయం నుండి లబ్ధి పొందుతోంది." ప్రభుత్వం కన్నుమూయడంతో సన్యాసులు నిరాహారదీక్ష చేస్తున్నారు. బౌద్ధమతం, బ్రాహ్మణవాదం మధ్య యుద్ధం బ్యాంకింగ్‌కు చేరుకుంది-దళిత బౌద్ధులు 5 సంవత్సరాలలో తమ స్వంత ఆర్థిక వ్యవస్థను ఏర్పరచుకోవాలని ఎలా ప్లాన్ చేస్తున్నారని నిలదీశారు.



# కానిస్టేబుల్ అంజయ్యను అభినందించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో జాతీయస్థాయిలో సిల్వర్ మెడల్ పొందిన మహబూబాబాద్ జిల్లా పోలీస్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ అంజయ్యను అభినందించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్. రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎస్పీ రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎస్పీ రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూరిటీవింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఈ నెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగంవివిఐపి, విఐపి నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసుకునే విధానంలో తెలంగాణ తరుపున పాల్గొన్న అంజయ్య సిల్వర్ మెడల్ సాధించారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వరంగల్ జిల్లా (పర్వతగిరి) జై భీమ్ న్యూస్

పర్వతగిరి మండలం కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్న పత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం జిల్లాలోని 10 పరీక్ష కేంద్రాల్లో 4200 మంది విద్యార్థులకు గాను 89.97 % మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల జిల్లా సమన్వయకర్త అపర్ణ తెలిపారు. అనంతరం పరీక్ష కేంద్రం ప్రాంగణంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, మెనూ ప్రకారం అందుతున్న ఆహారం తదితర వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ భయం వీడితే ఏదైనా సాధించగలరని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదివి పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి, వైస్ ప్రిన్సిపల్ జోత్స్నా తదితరులు ఉన్నారు.

## కొడుకు మృతి తాళలేక తండ్రి ఆత్మహత్య

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఎదిగిన కొడుకు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఓ తండ్రి బలవంతంగా ఉసురు తీసుకున్నాడు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం స్వామిరావుపల్లికి చెందిన కూచన రాజ్యలక్ష్మి-రవి దంపతులకు శిరీష, సాయికుమార్ సంతానం. కుమార్తెకు వివాహం చేయగా ఆరేళ్ల కిందట విద్యుత్ షాక్తో చనిపోయింది. ఈ దుఃఖంతో రాజ్యలక్ష్మి పక్షవాతానికి గురై మంచానికే పరిమితమైంది. కుమారుడు సాయికుమార్(23) ఈ నెల 16న రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. ఇవన్నీ చూసి తట్టుకోలేకపోయిన రవి పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## జ్యోతిష్యం పేరుతో చోరీ



మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్

పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో జ్యోతిష్యం పేరుతో అర తులం బంగారం చోరీ జరిగింది. సముద్రాల శోభ ఇంటికి వచ్చిన బురిడీ బాబాలు. జ్యోతిష్యం పేరుతో మీ ఇంట్లో సమస్యలు ఉన్నాయి మీకు పూజలు చేసి నయం చేస్తామని, మహిళకు బొట్టు పెడుతూ మత్తుమందు చల్లారు. మహిళా ఒంటిపై ఉన్న అర తులం బంగారం చోరీ చేసి పరార్. ఫోటో ఆధారంగా బాధిత మహిళ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

### గుండె జబ్బులని దూరంగా ఉంచే ఆహారాలు..?

గుండె జబ్బులని దూరంగా ఉంచే ఆహారాలు ఇవే ?ప్రస్తుత కాలంలో గుండెకు సంబంధించిన వ్యాధులతో చాలా మంది చాలా రకాలుగా బాధపడుతున్నారు. జీవనశైలి, తీసుకునే ఆహారం, టెన్షన్ ఇంకా ఉద్యోగంలో ఒత్తిడి వంటి కారణాల వల్ల మనిషికి గుండెకు సంబంధించిన వ్యాధులు చాలా ఎక్కువ అవుతున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, శరీరానికి అనువైన వ్యాయామం ఇంకా దురవాట్లకు దూరంగా ఉండటం గుండె ఆరోగ్యానికి చాలా మంచిది.మధుమేహం, అధిక రక్తపోటు , మూత్రపిండ వ్యాధులు, అలాగే దంత వ్యాధులు గుండెజబ్బులకు ఖచ్చితంగా దారితీస్తాయి. అలాగే అస్థిరంగా రొమ్మునొప్పి, రక్తపోటు అధికమవటం ఇంకా గుండె పని విధానంలో అసాధారణంగా ఉండటం లాంటివి కనిపించగానే ఖచ్చితంగా వైద్యున్ని సంప్రదించాలి.దేశంలో గుండె సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. గుండె సంబంధిత వ్యాధుల వల్ల చాలా మంది మరణిస్తున్నారు.వేళకు ఆహారం తీసుకోకపోవడం, వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిళ్లు ఇంకా తగినంత వ్యాయమం లేకపోవడం వంటివి గుండె పనితీరును మందగింపజేస్తున్నాయి. అలాగే రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోవడం కూడా గుండె పనితీరును ప్రభావితం చేస్తోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఇంకా ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.సాధారణంగా చేపలు ఎక్కవగా తినేవారిలో గుండె సంబంధిత వ్యాధులు తక్కువగా వస్తాయని అంటున్నారు వైద్య నిపుణులు. చేపల్లో ఉండే ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు గుండె పనితీరును బాగా మెరుగుపరుస్తాయి.అలాగే ఆకు కూరలు గుండెకు చాలా మంచిది. క్యాన్సర్ వంటి రోగాలను కూడా దరిచేరనివ్వవు. పాలకూర, కొత్తిమీద, ర్యాడిష్ మొదలైన వాటిలో కొవ్వు శాతం తక్కువ ఉండటంతో పాటు ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం, కాల్షియం ఇంకా పోటాషియం ఎక్కువగా లభిస్తాయి.

## కేయూ హాస్టళ్ల జాయింట్ డైరెక్టర్గా డాక్టర్ టి సంజీవ్




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ యూనివర్సిటీలో ఓల్డ్ ఫార్మసీ, స్పోర్ట్స్ హాస్టల్ నూతన జాయింట్ డైరెక్టర్ గా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు మరియు ఇన్చార్జి హెడ్ అయిన డాక్టర్ టి.సంజీవ్ ను నియమిస్తూ రిజిస్టర్ ఆచార్య రామచంద్రం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్తరులను వీసి ఆచార్య ప్రతాప్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య బి సురేష్ లాల్, హాస్టల్ డైరెక్టర్ ఎల్.పి రాజకుమార్, అదనపు సంయుక్త సంచాలకులు డాక్టర్ ఏ నరేందర్ పాల్గొన్నారు.

## రాజలింగమూర్తి హత్యకేసు చేసించిన పోలీసులు

**వివరాలు వెల్లడించిన ఎస్పీ కిరణ్ ఖరే**



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులో చిక్కుముడి వీడింది. కేసు మిస్టరీని పోలీసులు చేధించారు. నిందితులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భూ వివాదాలే రాజలింగమూర్తి హత్యకు కారణంగా నిర్ధారించామన్నారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు.

**హత్య కేసులో ఏడుగురు అరెస్ట్..**

మీడియా సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి.. నిందితుల పేర్లు వెల్లడించారు. రేణికుంట్ల సంజీవ్ (36), పింగిలి సీమంత్ (22), మోరె కుమార్ (35), కొత్తూరి కుమార్ (38), రేణికుంట్ల కొమురయ్య (60), దాసరపు కృష్ణ (45), రేణికుంట్ల సాంబయ్య (56). పరారీలో ఉన్న నిందితులు... కొత్త హరిబాబు - మాజీ వైస్ చైర్మన్ (బీఆర్ఎస్), పుల్ల నరేష్ తదితరులు.. వారి కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇంకా లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. నిందితుల నుంచి 2 కత్తులు, 2 రాడ్లు , 5 బైక్లు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నలుగురు కలిసి హత్య చేయగా.. ఇద్దరు రెక్కీలో పాల్గొన్నారని.. మిగతా వారు వాళ్ళతో అటాచ్లో ఉన్నారన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**ఇన్స్పెక్టర్ హరికృష్ణ**



వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని బీంపెల్లి గ్రామ శివారులో అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న 5 ఇసుక ట్రాక్టర్ లపై కేసు నమోదు చేయటం జరిగిందని, అక్రమ ఇసుక దందా చేసేవ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఈ హరికృష్ణ తెలిపారు.

## భద్రకాళి దేవాలయంలో రుద్రాభిషేకలకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొనండి

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

వరంగల్ నగరంలో భద్రకాళి దేవాలయంలో నిర్వహించబడుతున్న రుద్రాభిషేకాలు అందరూ భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని, ఈ రుద్రాభిషేకాలు నమక చమకలతో నిర్వహించబడునని భద్రకాళి దేవాలయం ఈఓ శేషభారతి ఒక ప్రకటనలో తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఎమ్మెల్యే రేవూరిని విమర్శిస్తే సహించేది లేదు

**దళితులను కంటికి రెప్పలా చూసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

**జనరల్ స్థానంలో దళితున్ని నిలబెట్టి గెలిపించిన ఘనత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిది.**

**నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీలో 90శాతం దళిత నాయకులే ఉన్నారు.**

**దళితుల్లో వర్గాలు సృష్టించడం రడం భరత్ మానుకోవాలి.**

**కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని మోసం చేసి పార్టీ మారిన ఘనత ఆయనది.**

**కార్యక్రమాలకు దూరంగా ఉంటూ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తే సస్పెండ్ చేస్తాం**

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ గీసుగొండ**



పరకాల జై భీమ్ న్యూస్:-

రాష్ట్రంలో జరిగినటువంటి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి జనరల్ స్థానంలో దళితుడిని నిలబెట్టి గెలిపించిన ఘనత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిదని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ కొనియాడారు. ఆదివారం గీసుగొండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పాల్గొని మాట్లాడాతూ గీసుగొండ మండల యూత్ అధ్యక్షుడు మాట్లాడిన తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది. నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నియోజకవర్గ అధ్యక్షుడిగా పరకాల,ఆత్మకూర్, దామెర,సంగెం మండలాలతో పాటు ముగ్గురు జిల్లా ప్రధాన కార్యదర్శులను కూడా దళితులకే అవకాశం ఇచ్చి గెలిపించి దళితులపై ప్రేమను చాటుకున్నారని అన్నారు.ఎప్పుడు ఎక్కడ లేని విధంగా పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ లో దాదాపు 90శాతం ఎస్సీ యువకులకే అవకాశం ఇచ్చి దళిత యువకులను రాజకీయంగా ఎదగడానికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ దళిత సమాజం మొత్తం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అండగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అన్ని కులాల, మతాల వారికి సమన్వయం జరుగుతుందని అన్నారు. గీసుగొండ మండల యూత్ అధ్యక్షుడు కేవలం రడం భరత్ అనే వ్యక్తి పూజ చేస్తూ ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడడం దురదృష్టకరం అని అన్నారు.జిల్లా,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దళితులు అయినప్పటికీ గీసుగొండ మండల యూత్ అధ్యక్షుడు ఎవరిని కలవకుండా చేస్తున్న స్వార్థపు నాయకులు గమనించాలి. ఏ కార్యక్రమంలో పాల్గొనకుండా పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేయడం ఏంటని.... ఇలా ఎవరు వ్యవహరించినా కూడా రాష్ట్ర కమిటీ నుండి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చినట్టు తెలపడం జరిగింది. కష్ట కాలంలో పార్టీని మోసం చేసిన ఘనత అనడం భరత్ ది దళితుల మధ్య వర్గాలను సృష్టించడం రడం భరత్ మానుకోవాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ హితవు పలికారు. రడం భరత్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని వదిలేసి టిఆర్ఎస్ పార్టీకి వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ఒక్కసారి పార్టీ మారి తిరిగి వచ్చిన వ్యక్తికి మళ్లీ అవే పదవులు ఎలా ఉంటాయని అన్నారు.దళిత సోదరులు స్వార్థపూరిత వ్యక్తుల మోసాలను,కుట్రను గమనించి ఉండాలని...ఇప్పుడే రాజకీయంగా ఎదుగుతున్న యువకులు స్వార్థపూరిత నాయకులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణలో మూడు రోజులు పాటు వైన్ షాపులు బంద్

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణలోని మందు బాబులకు బాధాకరమైన విషయం ఏమిటంటే?మూడు రోజులు పాటు వైన్ షాపులు, బార్లు మూతపడనున్నాయి. ఈనెల 25వ తేదీ సాయంత్రం 4గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4గంటల వరకు మద్యం షాపులు క్లోజ్ కానున్నాయి. మెదక్ %-% నిజామాబాద్ %-% అదిలాబాద్ %-% కరీంనగర్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలతోపాటు నల్గొండ %-% ఖమ్మం %-% వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పోలింగ్ జరిగే ఉమ్మడి ఏడు జిల్లాల పరిధిలోని ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, కల్లు కంపౌండ్ లు, బార్ అండ్ రెస్టారెంట్లు కూడా క్లోజ్ కానున్నాయి. అయితే, హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో మినహా మిగిలిన ప్రాంతాల్లో యథా విధిగా మద్యం షాపులు తెరుచుకుంటాయి.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యం లో కొల్లూరు, ఆర్సీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మూడ్రోజులు పాటు మద్యం దుకాణాలు మూసివేస్తు న్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు చేసినా, మద్యం సరఫరా చేసినా చట్టరిత్యా కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని కొన్ని పోలీస్ స్టేషన్లు రాచ కొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## విద్యార్థికి ధైర్యం చెప్పిన పోలీసులు

**లోపలికి పోను... భయమేస్తోందని మారం చేసిన బాలుడు కి ధైర్యం చెప్పిన పరీక్ష కేంద్రంలోకి పంపిన పోలీస్ సార్లు**



వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

నాకు భయం వేస్తోంది పరీక్ష పోను అని పరీక్షా కేంద్రం వద్ద మారం చేసిన బాలుడుని పోలీసులు బుజ్జగించి ధైర్యం చెప్పి పరీక్షా కేంద్రంలోకి పంపిన సంఘటన...హన్మకొండ లో జరిగింది. వివరాల్లోకి వేళితే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి తొమ్మిదవ తరగతుల్లో ప్రవేశాలకు ఆదివారం జరుగుతున్న అర్హత పరీక్ష నిర్వహిస్తున్న వేళ పలివేల్పుల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ పాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసేందుకు తండ్రితో వచ్చిన ఓ విద్యార్థి నేను లోపలికి పోను నాకు భయం వేస్తోందని మారం చేస్తున్న బాలుడిని అప్పుడే బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పరీక్షా కేంద్రానికి వచ్చిన హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, అక్కడే విధులు నిర్వహిస్తున్న కేయుసి ఇన్స్ స్పెక్టర్ రవికుమార్ అ విద్యార్థిని బుజ్జగించి ధైర్యం చెప్పి పరీక్షా కేంద్రంలోకి పంపించారు. సదరు విద్యార్థిని పరీక్ష రాసేందుకు పోలీసులు చూపిన చొరవ పరీక్షా కేంద్రం వద్ద వున్న విద్యార్థుల తల్లిదండ్రుల మనస్సుల్లో పోలీసులపై గౌరవం మరింత పెరిగింది. హర్షం వ్యక్తం ప్రజలు..

## కేయూ హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ మోహన్ నియామకం

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-

కాకతీయ విశ్వవిద్యాలయంలో హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ వడ్డేపల్లి మోహన్ ని మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ జాయింట్ డైరెక్టర్గా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ప్రతాప రెడ్డి నియమించడం జరిగింది ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు శనివారం అందజేయడం జరిగినది ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ మోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకాన్ని ఉంచి తన నియామకాన్ని చేసిన వీసీకి వైస్ ఛాన్సర్ కి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంకి హాస్టల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా తన విధులను సక్రమంగా నిర్వహిస్తానని యూనివర్సిటీ అభివృద్ధిలో తన వంతు పాత్రను పోషిస్తానని తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా మోహన్ ను తోటి అధ్యాపక మిత్రులు మరియు అధ్యాపకేతర బృందం మరియు పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేయడం జరిగినది.






## రకుల్ ప్రీత్ సింగ్ సినిమా.. ప్రేక్షకులకు బంపర్ ఆఫర్!

ఒకటి కొంటే మరొకటి ఉచితం వంటి ఆఫర్లు ఎవరికైనా ఇష్టంగానే ఉంటాయి. బిజినెస్ పెంచుకోవడానికి ఇలాంటి ఆఫర్లను ఇస్తుంటారు. ఇప్పుడు ఈ ఆఫర్ బాలీవుడ్ కి కూడా పాకింది. ఒక టికెట్ కొంటే మరో టికెట్ ఫ్రీగా ఇస్తామని ఒక బాలీవుడ్ సినిమా ప్రకటించింది. టాలీవుడ్ లో స్టార్ హీరోగా కొనసాగిన రకుల్ ప్రీత్ సింగ్ నటించిన హిందీ మూవీ 'మేరే హజ్బెండ్ కీ బీవీ' నిన్న విడుదలయింది. ఈ సినిమాలో అర్జున్ కపూర్ హీరో కాగా... భూమీ పెడ్నేకర్ మరో కథానాయికగా నటించింది. మరోవైపు విక్కీ కౌశల్, రష్మిక మందన్న నటించిన 'ఛావా' సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. దీంతో తమ సినిమా 'మేరే హజ్బెండ్ కీ బీవీ'కి ప్రేక్షకులను రప్పించేందుకు వన్ ప్లస్ వన్ ఆఫర్ ను చిత్ర నిర్మాతలు ప్రకటించారు. అయినా కలెక్షన్లు అంతంత మాత్రంగానే ఉన్నాయంటున్నారు.